# మేం పుణ్యం సంపాదించాం

'ఏమండోయ్! ఇవాళ శివరాత్రి.' మా ఆవిడ కేక పెట్టిందంటే ఆనాడు నిర్ధారణగా శివరాత్రి అన్నమాటే.

'అవుతే ఏమంటావ్?' అని అడిగాను మంచంమీదినుంచి లేవకుండానే.

'వేగం లేచి స్నానంచెయ్యండి'

గిరుక్కున తిరిగి వెళిపోయింది ఆర్డరు వేసేసి. తప్పదు మరి. లేచేతీరాలి.

లేచాను. మొహం కడుక్కున్నాను. మొహం కడుక్కోగానే కాఫీనీళ్లు అలవాటు. ఓమాటు అలా వంటింటిలోకి తొంగిచూశాను. అబ్బే! ఎక్కడా ఆ సరంజామా ఏమీ అవుపించలేందే! అసలు పొయ్యిలో నిప్పే లేనట్టుంది! గుండె గుభేలుమని వెనక్కి తిరిగి చూచేటప్పటికి, మా ఆవిడ నవ్వుతూ ఎదురైంది. అడుగుదామనే అనుకున్నాను. కాని అడగలేకపోయాను. నిర్ఘాంతపోయి మిడుతూ, మిడుతూ చూస్తున్నాను ఆవిడ మొహంలోకి.

'ఇవాళ శివరాత్రని చెప్పానుగా. ఉపవాసముండాలి మీరు," నవ్వుతూ చాల సులువుగా అనేసింది ఆ మాట. నా బాధ ఏమిటో దానికేం తెల్సు.

'నువ్వున్నావుగా వుపవాసం. నన్నెందుకుమళ్లీ బాధ పెట్టడంచెప్పు.'

'నేనున్నాను గనకనే మిమ్మల్ని కూడా వుండమనటం.'

'మనలో ఎవరున్నా ఒకటేగా.'

'అబ్బే అదేమన్నమాట, నేను చేసిన పుణ్యంనాది. మీరు చేసే పుణ్యంమీది.'

'కాదు. కాదు. మనజంటలో ఎవరు ఆర్జించినా సమంగానే పంచుకుంటాం ఆపుణ్యమేదో.'

'ఇద్దరం ఆర్జించటం అంతకన్నా మంచిదిగదూ?'

తనమాట నెగ్గాలన్న ఇదేకాని, మరి యివతల వాళ్ళ భావం గ్రహించే వుద్దేశమేలేదు. ఉపవాసమంటే స్వర్గానికి ఓ మెట్టువేశామన్న మూర్ఖంలో నేవుంది... సరే తను నమ్మింది, తనకి మంచిదని తోచింది, తను ఆచరించడం బాగానే వుంది. కాని యిష్టంలేకపోయినా నాచేత కూడా ఆచరింప చెయ్యాలన్న యీ మూర్ఖపు పట్టుదల ఏమిటి చెప్మా?

వొద్దని గట్టిగా అనలేక పోతున్నాను. ఏముందీ! తీరాఅనేస్తే ఆకాస్త మృదువూ పోతుందేమోఅని నాబెంగ. పెళ్లాంముందు జంకకుండా అంత నిక్కచ్చిగా చెప్పడ. మెల్లాగో నాకోసమస్యగా తయారయింది. అట్లా చెప్పి నెగ్గించుకునే మొగవాడెవడైనావుంటే, చెయ్యెత్తి దండం పెట్టాలి ఆ మహానుభావుడికి. లేదా తనన్న మాటను ఉపసంహరించుకొని, మొగుడు మాటను హర్షించే యిల్లాలన్నా నాకంతే గౌరవం.

'అవును కానీ, కడుపుమాడుతోంటే డ్యూటీ చెయ్యాలావొద్దా?'

'ఇవాళకూడా డ్యూటీఏమిటండోయ్.' అని అడిగింది నే నన్నమాట యందు విశ్వాసంలేనట్టు. అంటే తనకెంత భక్తి శ్రద్ధ లున్నాయో, అందరికీ అలాంటిభక్తిశ్రద్ధలే వుంటాయని, శివరాత్రినాడు ఎక్కడ పనులక్కడ ఆగి పోతాయని కాబోలు మా ఆవిడ తాత్పర్యం.

'పండుగా, పబ్బమూ ఏమీ అక్కర్లేదు మీకు, ఎంతసేపూ మీ తిండీ, మీ డ్యూటీ. అంతే అలాగే మీజన్మ, మిమ్మల్ని కట్టుకున్నందుకు నా జన్మ తిరించిపోవాలి.'

'మరి' తలమ్మకున్నామంటే ఏమన్నమాట?

'పోనీ అంత పీకమీద కత్తైయితే సెలవైనా పెట్టండి.'

'సెలవిచ్చే దాతైనా వుండాలా?'

'ఏం విడ్డూరమండీ మీది! ఏదో మలిగి పోయినట్టే చెబుతారు మీకా వుద్దేశం. లేదనండి. ఉంటే సెలవెందుకివ్వరూ?'

'ఉపవాసమంటే వుంటాను. ఉపవాసానికీ, సెలవుకీ సంబంధమేమిటి. రాత్రి జాగరం సంగతి ఆ తర్వాత చూసుకోవచ్చును. ఏదో యిలాగే కాలీడ్చుకుంటూ పోయి, సాయంత్రానికల్లా యింటికి చేరుకుంటానులే.'

'వొద్దొద్దు. అక్కడ మీరు సవ్యంగా వుంటారూ! నలుగురూ కలిసి ఏ హోటల్లోనో కతుకుతారు. మీ సంగతి నాకేం కొత్త ఏమిటి.'

ఎన్ని సాకులుచెప్పి తప్పించుకుందామన్నా ససేమిరా అన్నిటికీ అన్నీ అడ్డ సవాళ్లే. తప్పని సరిగా సెలవు పెడితేనే కాని గతిలేకపోయింది. ఆ వొచ్చే నాలుగు రాళ్లూ యీ రోజు రాకుండా పోయాయే అని కించపడ్డమాట వాస్తవమేకాని ఏం చెయ్యనూ? మహాశివరాత్రి...పర్వదినం. మళ్ళీమళ్ళీ రావలసినరోజు కాదు. దేవుడియందున్న భక్తి చేతకాకపోయినా, పెళ్లాన్ని మెప్పించడంకోసమైనా ఆనాడు ఆమాత్రం త్యాగంచెయ్యాలి మరి...అదీ కాక ఈదినం కూరఖర్చు ఎలా గడుస్తుందని భయపడుతున్న నాకు ఉపవాసం వుండడంవల్ల ఆ బెంగ కాస్తా తీరిపోయింది.

* * *

'యేమండీ ఇహ దేవాలయానికి వెడ్దామా?' అని అడిగింది ఆ సాయంత్రం.

'ఇంత తొందరగా నేనా?'

'తొందర లేదులెండి. ముందుగా పండూ కాయా తెచ్చుకోవాలిగదా!'

చచ్చేం! ఏం పురమాయిస్తుందో ఏమిటో!

'మొన్న మీరు జ్వరం పడ్డప్పుడు మొక్కుకున్నాను, శివరాత్రినాడు శివుడికి డజను అరటిపళ్ళు, ఐదుకొబ్బరికాయలూ యిస్తానని లేచి బజారుకి ఎళ్ళండి.'

అరె! యిదో కొత్తతంటా తెచ్చిపెట్టిందే. కనీసం రెండుమూడు రూపాయిలైనా వుండా లిప్పుడు. ఏందారి? జేబులన్నీ గాలిస్తే మూడణాలు దొరికాయి.

'అబ్బే, అన్ని డబ్బులు లేవు.' పెదవి విరుస్తూ అన్నాను.

'డబ్బు లేవంటే ఎలా కుదురుతుంది. ఎలాగో ఓలాగు తేవాలికాని.'



"ఇవాళ శివరాత్రని చెప్పానుగా. ఉపవాసముండాలి మీరు"

‘పోనీ మరోసారికి వాయిదా వెయ్య లేవా ?’

‘మళ్ళీ యేటిదాకానా ?’ దీర్ఘంగా యీడుస్తూ పలికిందా మాటలు వెక్కిరింతగా.

‘చూడు. మన దగ్గిర డబ్బుల్లేవని దేవుడికి మాత్రం తెలియదా ఏమిటి ? ఈమాటుకి మన్నించమని, అపరాధులమని ప్రార్థిద్దాం. అంతటితో చెల్లు.’

‘ఏమి మాటలండీ అవి! మన దగ్గిర డబ్బులున్నాయో లేలో దేముడికేం కావాలి ? మన మొక్కు చెల్లించుకోడం మన పని.’

‘మరి దేవు డివ్వంది మనకి మాత్రం ఎలా వొస్తాయి చెప్పు డబ్బులు ?’

‘ఆ! దేము డివ్వంది మనంతట మనమే గడించేస్తున్నాం లెద్దురూ ; మీ మాటలూ మీరూనూ...ఆపద గడిచిపోగానే భగవంతుడు మూలపడిపోతాడు.’

‘పండూ కాయా యిస్తామని, ముడుపులు చెల్లించుకుంటామనే కాబోలు ఆపదలు గడుపుతూ వుంటాడు! ఔనౌను. లంచమిస్తేనే కాని దేవుడైనా పలకడు పాపం.’

దేవుణ్ణి నిందిస్తున్నానని కోపమే వొచ్చిందో, లేకపోతే నే నన్నదానికి జబాబివ్వలేని సంతాపమో తెలియదు కాని, అశ్రువులు జలజలరాలాయి మా ఆవిడ కళ్లలోంచి. అది చూసి నాకూ కూడా అదేమో ఒకలా ఐపోయింది. విచిత్రమైన సృష్టి! ఏ ఆయుధాలకూ లేని శక్తి ఆడదాని కన్నీళ్ళకుండంటే అతిశయోక్తి కాదేమో! నిజంగా స్త్రీలకున్న ముఖ్యాయుధం కన్నీళ్ళు. అదీ, తలచుకున్నప్పుడు, సకాలంలో ప్రయోగించగలగడం మరొక విశేషం. ఎంత ప్రగల్భాలు కొట్టేవాడూ అక్కడ బోల్తాకొట్టకతప్పదు.

గదిలోకెళ్ళి కండువా భుజాన్ని వేసుకొని బజార్లో పడ్డాను ఆపళంగా...రెండు రూపాయలు పుట్టించే మార్గం నా మెదడులో వున్న తెలివినంతా ఉపయోగించి, నెత్తికొట్టుకున్నా సరె స్ఫురించలేదు ; కేవలం బుర్ర వేడెక్కిపోవడంతప్ప. బుర్ర వేడెక్కిపోగానే వొంట్లో మిగిలివున్న సత్తువ కాస్తా హరించుకపోయింది. అక్కడ్కొక తూముంటే దానిమీద చతికిలబడి శూన్యంగా చూస్తున్నాను నాలుగువైపులా.

చటుక్కున ఓ ఆలోచన తట్టింది. వెంటనే లేచి పళ్లదుకాణంవద్దకు వెళ్లాను.

‘ఏం తాతా! కులాసాగా వున్నావా?’ అని అడిగాను పళ్ళతాతని.

‘ఏదో బాబూ! మీ దయవల్ల.’

‘అయితే తాతా! మరి...మరి...’


తొట్రుపడింది మాట. అనవలసింది అన

శ్రీ చల్లా కృష్ణారావు

లేకపోయాను. ఏమిటో అందామని అక్కడిదాకా వొచ్చాను. తీరా వచ్చింతరవాత అది మర్చిపోయాను. కాస్సేపు తటపటాయించాను జ్ఞాపకం తెచ్చుకుందుకు. దానిసిగ తరగా, మళ్ళీ జ్ఞాపకం రాలేదు అదేమిటో.....ఒక్క క్షణం క్రిందట అనుకున్నది యింతలోనే మర్చిపోతే ఏమనుకోడం...ఆలోచించడానికి తగినశక్తివున్న మనిషిలోనే, చిటికెలో దాన్ని మరచిపోయే దౌర్బల్యం కూడా వున్నందుకు విచారించాలి.

‘తాతా! ఇవాళ శివరాత్రట కదూ!’

అప్పటికి మాటల్లోకి దించాను. ఇంతలో ఏదైనా మార్గం స్ఫురించకపోతుందా అని.



‘అదికాదు...అన్నిడబ్బులువున్నాయో లేదో చూడాలి’

‘పోనీ మీ దగ్గిర ఎన్నిడబ్బులుంటే అంతమట్టుకే యిస్తానులెండి’



పగలల్లా ఆఫీసులో పని చేసి అలిసివచ్చిన భర్త భోజనంచేసి నిద్రకు ఉపక్రమించాడు. భార్య అతన్ని సమీపించి:

"అప్పుడే ఏం నిద్రండీ? చూడండి, ఆకాశంలో చంద్రుడెంత బావున్నాడో?"

"అబ్బ, ఇప్పుడేం మించిపోయింది లేవే. రేపు పొద్దున చూస్తాలే."

'ఔను బాబూ! ఔను. పండూ కాయా యిమ్మంటారా బాబూ!'

'కావాలే తాతా!...కాని...'

'అంతటా ఒకటే ధర బాబూ! మీలాటి మెరిగి నోళ్ళదగ్గర బేరం చెప్పను. ఏమిటిమ్మంటారు? రెండుడజన్లు అరటి పళ్ళూ, పది కొబ్బరికాయలూ...'

'అదిసరిలే. కాని యింకా యింటికి పోలేదు. తిన్నగా యిలాగే వొచ్చేశాను.'

'అయ్యో బాబయ్యా! సంచీలేకపోతే నా సంచీలో వేసి యిస్తాను. మీకు తీరికైనప్పుడు మళ్ళీ తెచ్చి యిద్దురుగాని తీసుకు వెళ్ళండి.'

'అదికాదు...అసలు...అన్ని డబ్బులు వున్నాయో లేదో చూడాలి'

'పోనీ మీదగ్గర ఎన్ని డబ్బులుంటే అంతమట్టుకే యిస్తానులెండి.'

'అబ్బే అవి చాలవు...నాకో డజను అరటిపళ్ళూ, ఐదు కొబ్బరికాయలూ కావాలి...సరే, రేపొద్దున్నే యిచ్చేస్తాను...యిస్తావా?'

'క్షమించండి బాబూ! అరువివ్వనని చెవి నులుపుకున్నాను.'

'నన్నెరగవా ఏమిటి తాతా! ఈదారినే రోజూ పదిమార్లైనా వొచ్చి పోతుంటాను కదా!'

'అరువు కాదండి. తీరా పట్టుకపోయిన తరవాత ఒకో—ఆసామీ మళ్ళీ కూడా వుండడు. ఓ పెద్దమనిషి మీలాగేనమ్మించి పట్టుకపోయి ఏడాదిన్నర అయింది. ఇంతవరకూ అయిపులేదు.'

'నన్నూ వాణ్ణీ ఒకటే లెక్కలో కడతావా?'

'ధర్మమా తమరు అలా అనడం? కాని.. డబ్బుదగ్గర మాకు అందరూ ఒకటేనండి. అసలు వ్యాపారం సంగతే అంతండి. పాపిష్టిడబ్బు చేతిలోనుంచి ఊడదీసేసరికి నానాచంకలూ నాకాలి...మరేం అనుకోకండి...మీరైనా అంతే, నేనైనా అంతే...విషయం పెట్టకండి బాబూ! దయచెయ్యండి.'

ఆమాటలువింటూవుంటే నావొళ్ళు నీరైపోయింది. కాదూ మరి! అరువుకోసం కక్కుర్తిపడబోతే, సిగ్గుతో తలదించుకోవలసినపరిస్థితి తటస్థించింది. వెధవ ముష్టి మొహం చూడకుండా, నాలో నీసపెత్తు విలువా, నిజాయితీ లేనట్టుగా మాట్లాడుతోంటే, అంతకంటే అవమానం యింకేముంది? ఆ!...విలువా, నిజాయితీ మనిషిలో ఎక్కడేడ్చాయి చేతిలో డబ్బు లేనప్పుడు? వ్యక్తి విలువకు డబ్బే గీటురాయి. ఆ డబ్బే లేనప్పుడు వ్యక్తిత్వాన్ని కష్టాల్లో కాల్చవలసిందే...అయితే ఆ ఫుల్లలకున్న మూల్యంకూడా ఒకప్పుడు మనిషి కుంటుందా అని అనుమానం.

దించిన తలయెత్తకుండా బయల్దేరాను. దారిలో రేడుద్దామని, రేడ్చి మనసులోని భారం దించేసుకుందామని ఎంతో ప్రయత్నించాను. కాని గుండెలు తీవ్రంగా కొట్టుకోడం తప్ప, కళ్ళంట నీళ్ళు కారలేదు...ఆ విషయంలో ఆడవాళ్ళు ఎంతో మెరుగనిపించారు. వాళ్ళు యిట్టే ఏడ్చేసి, అట్టే జరిగిందాన్ని మర్చిపోతారు. మగవాడికా అదృష్టంలేదు.

చీరకొంగుతో కళ్ళు వొత్తుకుంటూవున్న పెళ్ళాం నా దృష్టిలో మెదలుతోంది. ఆవిడ దుఃఖానికి అర్థం అప్పట్లో తెలియకపోయినా, యిప్పుడు బోధపడింది. నేననుకున్నట్టు దేవుణ్ణి దూషించానని కాని, నేనన్నమాటకు జవాబివ్వలేక కాని కాదా దుఃఖం. మరేమిటంటే నా దరిద్రాన్ని


రు 1000 బహుమానం
లెప్రర్ క్యూర్
(రిజిష్టర్డు)
కుష్ఠు, బొల్లి, సుఖరోగాదులకు
గ్యారంటీ చికిత్స.
అన్ని షాపులలోను కేటలాగు ఉచితం.
లక్ష్మీ అండ్ కో
(రిజిష్టర్డు)
H. O. వాల్తేరు, ఆర్. యస్.
బ్రాంచీలు:
2/135 బ్రాడ్వే, మదరాసు.
గాంధీనగర్, విజయవాడ.
కటక్, సికింద్రాబాదు,
రాజమండ్రి etc.

విజయా టైర్సు
(ఫుల్ సర్కిల్ మోల్డ్సుతో అమర్చబడినవి)
విజయవాడ-2.

విజయవాడలో ఫుల్ సర్కిల్ మోల్డ్సుతో మీ టైర్లను సకాలములో రిట్రేడింగుచేసి యివ్వగలము. మీ విలువగల పాతకేసింగ్సు మా ఆథరైజుడు ఏజంట్లద్వారా కంపెనీకిపంపి, మా పనితనము చూడవలసినది.

ఏజంట్లులేనిచోట్ల వివరములకు కంపెనీకి వ్రాసి తెలుసుకొనవచ్చును.

ఇట్లు,
ప్రొప్రయిటర్సు, విజయాటైర్సు.



ఫోటో మార్కు పరిమళ వక్కపొడి
మంచి వాసనలతో తయారుచేసినది.
చాలా శ్రేష్ఠమైనది.




15 తులములు గల ప్యాకెట్టులోను ఒక మణుగు గల టిన్నులు లూజుగను చాలా అనుకూలమైన ధరలతో F. O. R. మదరాసు డెలివరికి సప్లయి చేయగలము. పర్లాకిమిడి, రాజమండ్రి, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి యింకా అనేకమైన చోట్లలో చాలా ప్రసిద్ధి జెందినది. ఇంకా వక్కలు అనేకమైన రకములు చాలా సరసమైనధరలకు పంపగలము.

**A. సుబ్రాయులు శెట్టి & సన్స్,**
132, ఆదియప్ప నాయక్ వీధి, జి. టి. మద్రాసు.
టెలిగ్రామ్ : "SUPERIOR" టెలిఫోన్ : 4764.




AT LESS THAN HALF PRICE
10,000 WATCHES BEING OFFERED ON PUJA OCCASION
EACH GUARANTEED 5 YEARS—



NO. 15 SIZE 10½


WATER PROOF: SHOCK PROOF

| PRICES— | ACTUAL | SALE |
|---|---|---|
| 15 J. STAINLESS STEEL | 82/- | 40/- |
| 17 J. STAINLESS STEEL | 92/- | 45/- |



NO. 16 SIZE 7¾

| | | |
|---|---|---|
| 5 JEWELS R/GOLD | 66/- | 29/- |
| 15 JEWELS R/GOLD | 80/- | 37/8 |



NO. 17 SIZE 6¾

SUITABLE FOR BOTH GENTS & LADIES

| | | |
|---|---|---|
| FANCY CHROME | 37/- | 18/- |
| 4 JEWELS R/GOLD | 44/- | 20/- |
| 15 JEWELS R/GOLD | 66/- | 32/- |
| POCKET WATCH PLANE | 25/- | 11/- |
| RADIUM DIAL | 30/- | 13/- |



| | | |
|---|---|---|
| TABLE CLOCK SWISS | 40/- | 18/- |
| ENGLISH | 35/- | 16/- |

FREE CATALOGUE ON REQUEST
MODEL PEN SUPPLIERS
POST BOX NO. 6772, CALCUTTA



చేతిపనుల వర్తకరహస్య బోధిని

60 రూపాయలనుంచి 500 రూపాయల వరకు నెలకు సంపాదించవచ్చును. ఇందు సబ్బు దినుసులు. సెంట్లు. అత్తరు, హేరాయిల్సు. పిప్పరమెంటు. వార్నిష్, వర్ణములు, పన్నీరు. షర్బత్తు ఊదువత్తులు. కర్పూరం, సిరా దినుసులు, గిల్టుయిచ్చే విధము, ఫోటో ఎత్తువిధము, బాణసంచా. మందులు. సులభముగా తయారుచేయు పద్ధతులతో 100 పేజీలు గల పెద్దపుస్తకము. వెల. రు. 1-8-0, పోస్టు ఖర్చు 6 అణాలు. మహోరాజ పుస్తకశాల, 2, అరుణాచలమొదలి వీధి. మద్రాస్.



కాశ్మీర్
అన్నిదగులకు అమోఘమైనది
గిరిజా & కో, రాజమండ్రి



గనోక్వెల్
అన్నిసెగలకు గంటలలో గుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి.


చూసి భరించలేక కార్చిన కన్నీరై వుండాలి.

* * *

మందహాసంతో తులుకుతూ అందుకుంది నా చేతిలోని సంచీ మా ఆవిడ.

'మీరు దొంగలు సుమండీ; డబ్బులు లేవన్నారు కదా, యివన్నీ ఎలా వొచ్చాయి.' ప్రశ్నార్థకంగా కోరగా చూసింది నాకేసి. ఏం వలేని నవ్వొకటి నవ్వేశాను, ఆవిడ ప్రశ్నకి జవాబుగా. నా మట్టుకి నాకే గుండెలు దడదడ మంటున్నాయి. నేను డబ్బుసంపాదించిన విధానం తల్చుకుంటే. ఆవిడకి ఎలా చెప్పను ? ఆవిడకి తెలియకుండా ఎలా దాచగలను ?

దేవాలయానికి బయల్దేరాము యిద్దరమూను. అప్పటికప్పుడే ఎనిమిదిగంటలయింది రాత్రి. ఆవిడమాత్రం వుత్సాహంగానే వుంది. నాకు ఉపవాసం తాలూకు మజా బాగా తెలిసొస్తోంది. దానికి తోడు గుండెలు పీకుతున్నై కూడా.

దేవాలయంలో మేము అడుగుపెట్టడమేమిటి, జయజయధ్వని మా చెవుల్లో పడడమేమిటి, రెండూ ఒక్కమాటే జరిగాయి. దరియాఫ్తు చేసినమీదట, ఆనాటి శివరాత్రి మహోత్సవానికి ఖర్చంతా ఓ ఆసామీ భరిస్తున్నాడని, తెల్లవార్లూ ఆవు నేతితో దీపారాధన చేయిస్తున్నాడని, ఆ పుణ్యాత్ముణ్ణి అప్పుడే పూలమాలల్తో అలంకరించి తీసుకొని వచ్చారని, తేలింది.

'ఓహోహో ! ఏం పుణ్యముండీ...ఏం పుణ్యమండీ.' తన్మయత్వంతో మూర్ఛపోతుందా ఏమిటా అన్నంత భయం వేసింది నాకు, మా ఆవిడ వైఖరి చూసి. కాని అంతపనీ జరగలేదు నయమే.

'ఆయన ఎవరండీ ?' ఎవడో ఏమిటో నాం మా చెప్తె తెలిసి ఏడిచి నట్టుగా ప్రశ్నించింది నన్ను.

'ఎంత అదృష్టముండీ...భగవంతుని సాన్నిధ్యం సంపాయించాలన్నా పెట్టి పుట్టాలిసుమండీ.'

వాడు పెట్టిపుట్టాడు. మనం పెట్టిపుట్ట లేదు. ఎందుకొచ్చిన సోది. నాకు తల నొప్పి అలాంటి మాటలు వింటానికి.

'ఇంకా కదలరేం. ఆయన దర్శనమైనా చేసుకుంటే మన కింతగతైనా పుడుతుంది పదండి.'

చెయ్యిపెట్టుకొని యీడ్చుకుపోతోంది నన్ను బలవంతంగా. పూజారికి తప్ప యింకొకళ్లకు ప్రవేశించడానికైనా వీలు లేని స్థలంలో, లింగానికి అతి సమీపంగా, అంటే యించుమించులో తగుల్తూ, కూర్చున్నాడా మహాభక్తుడు. ఆ ముఖం చూస్తూ

(24—వ పేజీ చూడండి)

## సి. కె. సెన్ అండ్ కంపెనీ లిమిటెడ్.

1878 నుంచి ఆయుర్వేద ఔషధములు, ఆసవములు, అరిష్టలు, తైలములు, ఘృతములు, దేశీయ ఔషధములు, షరబతులు మొదలైనవి తయారు చేయుచున్నవారు.

## మాలతీ రసాయన్

అతి మూత్రవ్యాధికి, ఇతర మూత్ర సంబంధ దోషములకు ప్రత్యేకౌషధము. మూత్రవిసర్జనమును చక్కపరచి చక్కెరను, అల్బ్యుమెన్‌ను వేరివ్వను.

## సంజీబన్ రసాయన్

నపుంసకత్వమును, నరముల బలహీనతకు ప్రత్యేకౌషధము. కృషింపును అరికట్టి అంపికయమును నివారింప పటుతరముగ పనిచేయును. ఇవి రెండు లేక ఎక్కువ ఔషధములు చేరిన ప్రిస్క్రిప్షనుల రూపమున లభించును.

## జబాకుసుమ్ హౌస్
కలకత్తా 12.

ఒక గంటలో యౌవ్వనము

## కామ స్తంభన

ధాతుపుష్టి, సంసారసుఖము నిచ్చుటలో సాటిలేనిది. నిరాశచెందిన వృద్ధులయందు శక్తి, ఉత్సాహము నిచ్చును. రు. 2-8-0

మదన మంజరి ఫార్మసీ

184, చైనా బజారురోడ్డు, మద్రాసు.

మదరాసు ఏజంటు: S. T. పల్లానో & సన్సు, పురసవాక్కం & కీల్పాకం.

బెజవాడ—శ్రీనివాస మెడికల్ ... పార్కురోడ్డు, రాజమండ్రి—ఈశ్వరదాస్ & కో, మెయిన్ రోడ్డు. నెల్లూరు: ఆర్యన్ ఫార్మసీ.


గాణిగింది. కనుచూపు మేరలో ఆ ముసలాయన తప్పిస్తే ఇంకెవరూ లేగు.

కొద్ది నిముషాలామె అట్లానే నిల్చుంది. మధ్య మధ్య ముసలాయన తన వంక చూస్తున్నాడని గ్రహించి ఒకచోట కూర్చున్నది. ఆయన ఎవరో పెద్ద ఇంటాయనల్లే ఉన్నాడు.

అతనింకా రాడేమిటి?

తనని ఫూల్ చేస్తున్నాడా?

చుట్టూ చూసింది శకుంతల మళ్ళా. ఎవ్వరూ రాడంలేదు. ఏదో ఆలోచిస్తూ ఎలాగో అయిదున్నర అయేదాకా గడిపింది. ఆ యువకుడి జాడలేదు.

'డామ్‌హిమ్' అని గట్టిగా అని వెళ్లిపోడానికి లేచింది శకుంతల కోపంగా.

ముసలాయన అప్పుడు చేతులో ఉన్న పుస్తకం మూశాడు. "ఏమమ్మా అంత కోపంగా ఉన్నావ్?" అన్నాడాయన.

ఆమె నిజం చెప్పలేకపోయింది. "ఏమీ లేదండి. ఊరకనే వచ్చాను. తోచడం లేదు. చికాకు పుడుతోంది" అన్నది.

ఆయన చిన్న నవ్వునవ్వాడు. 'నీమాటలు అబద్ధం అని నాకు తెల్సులే' అనేట్లు, శకుంతల సిగ్గుపడ్డది.

"ముసలివాళ్ళకి నిజంచెప్తే మంచే జరుగుతుందమ్మా. నాకు కొంచెం థాట్ రీడింగ్ వచ్చును. నీ పేరు శకుంతల కాదమ్మా?... సిగ్గుపడకు. అతనిక్కడికి రాడు." అని ఆగాడు.

ఆమె నిరాశగా చూసింది-దొరికిపోయాననుకుంది. ఈయనెవరో మహానుభావుడల్లే ఉన్నాడే!

"అసలు జరిగిన సంగతి చెప్పేదా?" అన్నాడాయన ఒక్కక్షణం కళ్ళు మూసుకుని. ఎక్స్‌రే తీస్తోన్నట్లు *Feel* అయింది శకుంతల.

"...అతనువస్తే ఏంచేస్తావు?" అన్నాడాయన కళ్లు తెరిచి.

"ఇంకెప్పుడూ అలా చెయ్యొద్దని చెప్తాను"

ఆయన మళ్లా నవ్వాడు. చిన్నగా "నిజంగానా?"

"ఔనండీ..."

"అతనంత అపరాధం ఏంచేశాడని? మీ రేడియో తనని బాధిస్తోందిగనుక నిన్ను కొంచెం వాల్యూం తగ్గించమన్నాడు. పెద్ద నేరం ఏమిటి చేశాడమ్మా?"

శకుంతల తల వంచుకున్నది.

"నాకు తెల్సునమ్మా. నువ్వు చాలా మంచిదానివని. అంతకోపం నీకు గానే రాదు. ఊరికేనే అతన్ని చూద్దామను

కున్నావ్. కౌతుకం చాలా బలమైనదిగదూ మరి!"

"ఆయన ఎవరండీ?"

ముసలాయన ఒక్కసారి ఆమెపైపు తన కళ్లు తిప్పి,

"అతేనా. చాలా ముసిలాయనలే అమ్మా" అన్నాడు.

శకుంతల దెబ్బ తిన్నది....."ముసిలాయనా?" అన్నది.

"ఔనమ్మా..."

"పరీక్షకి చదువుతానన్నా 'డే'?"

ఆయన పెద్దగా నవ్వాడీసారి..."అబద్ధంలే" అన్నాడు.

"ఎవరండీ ఆయన అసలు?"

"— నేనేనమ్మా..."

నిలువునా నీరైపోయింది శకుంతల. ఈయనా?...

"మీ ఇంట్లోనే క్రింది భాగంలో ఉంటున్నాం. మా అల్లుడింటికి వచ్చాను. వాళ్ళ రేడియో చెడ్డది. నాకు పన్నెండు దాకా నిద్ర పట్టదు. ఆ ఇంగ్లీష్ సింఫొనీలూ అవీ నాకిష్టం. అందుకని ఈనాటకం వేశానమ్మా."

"నాతో చెప్తే..."

"పిల్లలమ్మా మీరు—పంతంతో ఏమన్నా చేయిందగలం గాని, మంచిని అనేరా!...నాటకంలా ఉందా?—ఏమను కోవుగదూ?"

శకుంతలకి చాలా బాధగా ఉన్నది. పెద్ద దెబ్బతిన్నదానిలా తల దించుకున్నది.

"ముసిలాళ్ళమీద అంత కోపం అయితే ఎలాగమ్మా? కావలిస్తే నాతో దెబ్బలాడు. మా మనవరాల్లాగా వే లే..."

శకుంతలకి జరిగినదంతా తల్చుకోగానే నవ్వు వచ్చింది. ఇక ఆగలేక నవ్వింది గట్టిగా.

"రేపు వెళ్తున్నానమ్మా ఇంగ్. అందుకే నీకు కనిపించాను. వెళ్దామా?" అన్నాడాయన లేస్తూ.

"పదండి" అని వెనకాల బయలుదేరింది. కొంచెందూరం వెళ్ళగానే సంభాషణ మొదలుపెట్టింది. ★

## మేం పుణ్యం సంపాదించాం

(15-వ పేజీ తరువాయి)

విస్తుపోయాను. అలా వుండిపోయాను కొంతసేపు పరధ్యానంగా.

'ఏమండీ! చూడండి...చూడండి' మా ఆవిడ నన్నూపుతోంది.